# 25th Meeting of the Working Mechanism for Consultation & Coordination on India-China Border Affairs

October 14, 2022

## భారత్-చైనా సరిహద్దు వ్యవహారాలపై సంప్రదింపులు మరియు సమన్వయానికి సంబంధించి కార్యాచరణ యంత్రాంగం యొక్క 25వ సమావేశం

అక్టోబర్ 14, 2022

1. భారత్ –చైనా సరిహద్దు వ్యవహారాలపై సంప్రదింపులు మరియు సమన్వయానికి సంబంధించి కార్యాచరణ యంత్రాంగం (డబ్ల్యూఎంసీసీ) యొక్క 25వ సమావేశం 2022 అక్టోబర్ 14న జరిగింది. భారతీయ ప్రతినిధి బృందానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని జాయింట్ సెక్రటరీ (తూర్పు ఆసియా) సారథ్యం వహించారు. చైనీస్ ప్రతినిధి బృందానికి చైనా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు సంబంధించిన సరిహద్దు & ఓసియానిక్ అభివృద్ధి డైరెక్టర్ జనరల్ నేతృత్వం వహించారు.

2. భారత్-చైనా సరిహద్దు ప్రాంతాలకు సంబంధించి లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ (ఎల్ఏసీ) వెంబడి నెలకొన్న పరిస్థితిని ఇరు పక్షాలు సమీక్షించాయి. 2022 మే నెలలో జరిగిన గత డబ్ల్యూఎంసీసీ సమావేశం నుంచి చోటుచేసుకున్న పరిణామాలను గుర్తుచేసుకుంటూ, గోగ్రా-హాట్ స్ప్రింగ్స్ ప్రాంతం (పీపీ-15) నుంచి 2022 సెప్టెంబర్ 8-12 తేదీల్లో దశల వారీగా, సమన్వయంతో కూడిన అలాగే నిర్ధారించబడిన విధంగా బలగాలను ఉపసంహరించుకోవడాన్ని వారు స్వాగతించారు. ఈ చర్యలు అనేవి, భారత విదేశీ వ్యవహారాల మంత్రి మరియు చైనా స్టేట్ కౌన్సిలర్ & విదేశాంగ మంత్రి మధ్య ఇటీవల 2022 జూలైలో బాలీలో జరిగిన సమావేశంతో సహా, వారి మధ్య కుదిరిన అవగాహనకు నిదర్శనమని వారు పేర్కొన్నారు.

3. ఎల్ఏసీ వెంబడి సాధ్యమైనంత త్వరగా మిగిలిన సమస్యలను కూడా పరిష్కరించుకోవడానికి దౌత్య మరియు సైనిక మార్గాల ద్వారా చర్చలను కొనసాగించేందుకు ఇరు పక్షాలు అంగీకరించాయి, దీనివల్ల ద్వైపాక్షిక సంబంధాల్లో సాధారణ పరిస్థితులను పునరుద్ధరించేందుకు మార్గం సుగమం అవుతుంది.

4. ప్రస్తుత ద్వైపాక్షిక సమావేశాలు మరియు ప్రోటోకాల్స్‌కు అనుగుణంగా, పశ్చిమ సెక్టార్‌లోని ఎల్ఏసీ వెంబడి మిగత సమస్యలకు కూడా పరిష్కారాన్ని సాధించాలన్న లక్ష్యంతో, తదుపరి విడత (17వ) సీనియర్ కమాండర్ల సమావేశాన్ని వీలైనంత త్వరగా నిర్వహించేందుకు వారు అంగీకరించారు.

**న్యూఢిల్లీ**
**అక్టోబర్ 14, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.